## క్లుప్తంగా

### నేడు 'డయల్ యువర్ డీఎం'

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల సలహాలు, సూచనలతో పాటు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేసేందుకు శుక్రవారం 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెల్ నంబరు 99592 26308 ఫోన్ చేయాలని కోరారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ అర్బన్ : నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ మండల పరిధితో పాటు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ లేన్ల కింద ఉన్న చెట్లను తొలగింపులో భాగంగా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

### దుండగులపై కేసు నమోదు చేయాలి

హాలియా : కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న దళిత నిరుద్యోగ యువతి శిరీష (బర్రెలక్క) కుటుంబ సభ్యులపై భౌతిక దాడులకు పాల్పడుతున్న దుండగులపై కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో వయోజను రాలైన నిరుద్యోగ దళిత యువతీ స్వేచ్ఛగా ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని, అభ్యర్థి కుటుంబ సభ్యులపై భౌతిక దాడుల ద్వారా భయభ్రాంతులకు గురిచేసి దళిత యువతిని పోటీలో లేకుండా చేయాలని ప్రయత్నం చేయడం శోచనీయమన్నారు. శిరీషకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి భౌతిక దాడులు చేస్తున్నారని విమర్శించారు. దాడులకు పాల్ప డిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

### ఓటరు స్లిప్‌ల పంపిణీ



స్లిప్‌లను పంపిణీ చేస్తున్న బీఎల్‌ఓ

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 30న జరగనున్న పోలింగ్‌లో భాగంగా గురువారం మిర్యాలగూడ మున్సిపాలిటీలో పలు వార్డుల్లో బూత్ లెవల్ అధికారులు(బీఎల్‌ఓ)లు ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్‌లను పంపిణీ చేస్తున్నారు. మున్సిపాలిటీలో 48వార్డులుండగా బీఎల్‌ఓలు ప్రతి వార్డులో ముగ్గురు, నలుగురు చొప్పున ప్రతి ఇంటికి వెళ్లి చిటీలను అందజేస్తున్నారు. ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం గుర్తించి వివిధ రకాల గుర్తింపు కార్డుల్లో ఒకదానితో ఓటరు చిటీని తీసుకుని పోలింగ్ కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు.

### కాంగ్రెస్‌కు టీడీపీ మద్దతు

మిర్యాలగూడ టౌన్ : అసెంబ్లీ ఎన్నికల్లో జాతీయ పార్టీ ఆదేశాల మేరకు మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డికి టీడీపీ సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరుగుతుందని టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, టీడీపీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, నాయకులు నసిరుద్దీన్‌బాబా, కాశయ్య, గంధం శ్రీను, పడిగపాటి రాంరెడ్డి, వెంకటేశ్వర్లు, రావిరాల నాగేందర్, ఉప్పలపాటి గోపాలకృష్ణ, అనంతరాములు, శ్రీను, రమేష్‌నాయక్, ప్రభాకర్, సైదులు, గోవింద్, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌చారి తదితరులున్నారు.

### కాంగ్రెస్ నుంచి సీపీఎంలో చేరిక



కండువాలు కప్పి సీపీఎంలోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికారు మల్లేశ్

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని మైసమ్మకుంట తండాకు చెందిన శ్రీధర్, రాము, హుస్సేన్ మౌలాలి, బాబునాయక్ ఆధ్వర్యంలో వందమంది యువకులు గురువారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సీపీఎంలో చేరారు. వీరికి ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నూకల జగదీశ్‌చంద్ర, మల్లు గౌతంరెడ్డి, వీరాచారి, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా మూడోసారి ఆశీర్వదించండి

● మిర్యాలగూడ బీఆర్‌ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు



మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు ప్రచారానికి హాజరైన ప్రజలు

మిర్యాలగూడ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తనను మూడోసారి గెలిపించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు ప్రజలను కోరారు. గురువారం పట్టణంలోని బంగారుగడ్డ, ఏడుకోట్లతండా, భాగ్యనగర్‌కాలనీ, రామచంద్రగూడెం తదితర ప్రాంతాల్లో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు పూలమాల వేసి, హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలోని 29వ వార్డులో రూ.5.77కోట్లు, 30వ వార్డులో రూ.5.83కోట్లు, 31వ వార్డులో రూ.4.51కోట్లు, 32వ వార్డులో రూ.4.26కోట్లు, 12 వార్డులో రూ.4.45కోట్లు, 13వ వార్డులో రూ.5.35కోట్లతో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ విష్ణు, కౌన్సిలర్లు చైతన్య, రాణిశ్రీను, స్వర్ణలతవజ్రం, మాజీ కౌన్సిలర్ మాజీద్ పాల్గొన్నారు.

**భాస్కర్‌రావును గెలిపించాలి**

నియోజకవర్గంలో అభివృద్ధి ఇలానే కొనసాగడానికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని ఆయన సతీమణి నల్లమోతు జయ ప్రజలను కోరారు. గురువారం పట్టణంలోని శాంతినగర్, హౌసింగ్‌బోర్డు కాలనీల్లో ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగార్జునచారి, మాజీ కౌన్సిలర్ మన్నెం లింగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**సంక్షేమాభివృద్ధిపై విస్తృత ప్రచారం చేయాలి**

వేములపల్లి : బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమాభివృద్ధి పథకాలను గ్రామగ్రామాన ప్రతీ



మిర్యాలగూడ : మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ అన్నారు. గురువారం మండలంలోని రావులపెంట, ఆమనగల్లు, సల్కునూరు, మంగాపురం గ్రామాలకు సంబంధించిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, రాజు, సైదులు, మల్లయ్యయాదవ్, ఎంపీటీసీ రాములమ్మవెంకన్న, లలితరవి, శ్రీరాంరెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కృపాకర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.



శాంతినగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు సతీమణి జయ

**భాస్కర్‌రావును గెలిపించాలని ప్రచారం**

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అవంతీపురంలోని వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, సైదులు, సర్పంచ్ వెంకన్న, పద్మ, నాగయ్య, సోమయ్య, రవి, విజయ్ పాల్గొన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

● నాగార్జునసాగర్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి

పెద్దవూర : రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నాగార్జున సాగర్ ఆ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సంగారం, నీమానాయక్ తండా, చింతపల్లి, పొట్టివానితండా, తుంగతుర్తి, పెద్దగూడెం, తెప్పలమడుగు, తమ్మడపల్లి, కొత్తలూరు, బట్టుగూడెం, వెలమగూడెం గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు 'ఇందిరమ్మ రాజ్యం- ఇంటింటా సౌభాగ్యం' పేరుతో 67 అంశాలతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో రూపొందించిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పెద్దగూడెం ఉప సర్పంచ్ చందా నాగారెడ్డి, ప్రభావతి సంజీవరెడ్డి, ఎంపీటీసీ జ్యోతికృష్ణ, రమేష్ రాథోడ్, నారాయణ, లక్ష్మీపవన్, కోటిరెడ్డి, శోభారమణారెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

**ప్రేమ, అభిమానం మరువలేనిది**

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : నలభై ఏళ్లుగా మీరు నాపై చూపించిన ప్రేమ, అభిమానం తాను ఎన్నటికీ మరువనని, ఆ ప్రేమ, అభిమానమే తాను రాష్ట్రంలో మహా నాయకుడిని చేసిందని మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తన మారుడు జైవీర్‌రెడ్డికి మద్దతుగా ఆయన గురువారం మండలంలోని అల్వాల, తిరుమలగిరి, రంగుండ్ల తండాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కాంసాని చంద్రశేఖర్, అల్వాల, తిరుమలగిరి సర్పంచ్‌లు పెంకీసు పాపిరెడ్డి, శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శాగం పెద్దిరెడ్డి పాల్గొన్నారు.



పెద్దవూర : పెద్దగూడెంలో జైవీర్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు

**కుటుంబ సభ్యుల ప్రచారం**

హాలియా : కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ఆయన తల్లి సుమతి, భార్య అనుశ్రీ స్థానిక నేతలతో కలిసి గురువారం పట్టణంలో ఇంటింటి ప్రచారం చేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజారమేష్ యాదవ్, కౌన్సిలర్లు దీప్తి, సుధారాణి, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిక**

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు పులకరం యాదగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, నాయకులు సూదిని జగదీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : అల్వాలలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జానారెడ్డి



హాలియాలో ప్రచారం చేస్తున్న జైవీర్‌రెడ్డి తల్లి సుమతి, భార్య అనుశ్రీ.

# బీజేపీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

● దేవరకొండ అభ్యర్థి లాలునాయక్

దేవరకొండ : కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యపడుతుందని దేవరకొండ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలునాయక్ అన్నారు. గురువారం చందంపేట మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. నక్కలగండి ప్రాజెక్టును ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని విస్మరించారని ఆయన ఆరోపించారు. మోసపూరిత మాటలతో గెలిచిన నాయకులు ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే నక్కలగండి ప్రాజెక్టును పూర్తిచేసి సాగు, తాగునీరు అందించేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, పాత్లావత్ అంజినాయక్, శ్రీశైలంయాదవ్, కొమ్ము వెంకటయ్య, వినోద్, జెల్దా భాస్కర్ పాల్గొన్నారు.



దేవరకొండ : పత్తి కూలీల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న లాలునాయక్

**లాలునాయక్‌ను గెలిపించాలి**

డిండి : అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలూనాయక్‌ను గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు వానం నరేందర్ రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం మండల పరిధిలోని చెర్కుపల్లి, శేషాయికుంట,తవక్లాపూర్ గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శ్రీకాంత్, వెంకటేష్, కిరణ్, విజయ్, గెల్వయ్య, రాజు, పెద్దిరాజు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు ఈబీసీ సంఘం మద్దతు

నాగార్జునసాగర్ : అసెంబ్లీ ఎన్నికల్లో ఈబీసీ సంఘం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించింది. ఈ మేరకు నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలో ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి కరపత్రం విడుదల చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. 'కేసీఆర్‌కో హఠావో..తెలంగాణకో బచావో' అనే నినాదంతో రాష్ట్ర వ్యాపితంగా జనచైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### ఆరు గ్యారంటీలతో ప్రతీ కుటుంబానికి మేలు

త్రిపురారం : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో ప్రతీ కుటుంబానికి మేలు జరుగుతుందని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నాగార్జునసాగర్ కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాగర్ నియోజకవర్గ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు నరేష్, వెంకట్ రెడ్డి, నారాయణ, పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు వైద్యసేవలు ఉచితంగా అందించాలి

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం నెలకు ఒకసారైనా ఉచితంగా వైద్యసేలు అందించాలని మిర్యాలగూడ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి అన్నారు. గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అపోలో రీచ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో గైనకాలజీ, పల్మనాలజీ, పీడియాట్రిక్ విభాగాలకు చెందిన డాక్టర్లు 400మంది విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విజయేందర్, ఝాన్సీ, రాగమాలికదేవి, సంజన, మార్కెటింగ్ టీం సభ్యులు పాండునాయక్, బాబునాయక్, రవి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



బాలికలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

# కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు



త్రిపురారం : మాటూర్‌లో భగత్ ఎన్నికల ప్రచారానికి హాజరైన ప్రజలు

త్రిపురారం : కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు నమ్మి మోసపోవద్దని నాగార్జున సాగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్ అన్నారు. గురువారం మండంలోని చెన్నాయిపాలెం, అల్వాలపాడు, సత్యంపాడు తండా, వ స్రాం తండా, మాటూర్, డొంక తండా, బడాయి గడ్డ, రూప్ల తండా, అప్పలమ్మ గూడెం, లోక్యా తండా, రాజేంద్రనగర్ గ్రామ పంచాయతీలతో పాటుగా వాటి పరిధిలోని తండాలలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రికార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌లతో కలిసి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నోముల భగత్ యాదవ్ మాట్లాడుతూ.. ఢిల్లీ రాజులకు తెలంగాణ భవిష్యత్‌ను తొందరపడి తాకట్టు పెట్టొదన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రా రెడ్డి, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రామయ్య, మండల అధ్యక్షుడు నరేందర్, పీఏసీఎస్ చైర్మన్ జయరాం నాయక్, రైతుబంధు జిల్లా సభ్యులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, కోటేష్ యాదవ్, కామర్ల జానయ్య, జంగిలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**సతీమణి ప్రచారం**

హాలియా : నాగార్జున సాగర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ గెలుపు కోసం ఆయన సతీమణి నోముల భవాని గురువారం హాలియా పట్టణంలో పలు వార్డుల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ పార్టీ గెలిపిస్తే చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ప్రజలను ఓట్లు అడిగారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బాబుద్దీన్, మహిళలు ఉన్నారు.



త్రిపురారం : రూప్లతండాలో భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు

**బీఆర్‌ఎస్‌లో చేరిక**

త్రిపురారం : మండలంలోని కామరెడ్డి గూడెం గ్రామానికి చెందిన త్రిపురారం మండల బీజేవైఎం మండల అధ్యక్షుడు కసగంటి గోవర్దన్, పాలగాని వెంకన్న, నర్సింగ్ మహేష్, నర్సింగ్ వెంకన్నలు బీజేపీ పార్టీకి రాజీనామా చేసి గురువారం కామారెడ్డి గూడెం సర్పంచ్ జొన్నలగడ్డ రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో భగత్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన బీజేపీ కార్యకర్తలకు భగత్ యాదవ్ గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రాహుల్ గాంధీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

మునుగోడు: తెలంగాణ రాష్ట్రంలో 60 శాతానికి పైగా ఉన్న బీసీల కులగణనపై కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకోవడాన్ని తాము స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన మునుగోడులో విలేకరులతో మాట్లాడారు. వరంగల్ డిక్లరేషన్‌లో బీసీల కుల గణనపై రాహుల్‌గాంధీ నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తున్నామని, బీసీ కులగణన జరిగేతేనే బీసీలు రాజకీయంగా, ఉద్యోగ, ఆర్థికపరంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు దక్కుతాయన్నారు.

### కాంగ్రెస్‌కే మాలల మద్దతు

నల్లగొండ : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే మాల సంఘాల ఐక్య వేదిక మద్దతు ఇస్తోందని గ్రంథాలయ మాజీ చైర్మన్ రేఖల భద్రాద్రి, మాల మహానాడు మాజీ అధ్యక్షుడు కంచి మధు తెలిపారు. గురువారం నల్లగొండలోని జిల్లా పరిషత్ గెస్టు హౌజ్‌లో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు ఎన్నమల్ల అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మాలమహానాడు, మాల సంక్షేమ సంఘం, జైభీం సేన, తెలంగాణ మాల మహానాడు, అనుబంధ సంఘాలు ఒకటై కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటిస్తున్నాయన్నారు. తలమల్ల యాదగిరి, రేఖల సైదులు, ఎంపీటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి బెజ్జం సాయి, ఎనమల్ల అనిల్‌కుమార్, చింతపల్లి లింగయ్య, భూతం అర్జున్, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడిగా పనిచేస్తా.. అసెంబ్లీకి పంపండి

● మిర్యాలగూడ సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ : ప్రజా నాయకుడిగా నిత్యం ప్రజల కోసం పనిచేస్తానని , ఎన్నికల్లో తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం దామరచర్ల మండలంలోని రామోజీతండా, ధనియాలతండా, సత్‌తండా, జైతిరాంతండా, గొట్టితండా, బొల్లిగుట్టతండా, వాచ్యాతండా, నర్సాపురం, వాడపల్లి, టీవీగూడెం, ఇర్కిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజల నాయకుడిగా నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నానన్నారు పార్ట్-బీ కింద అటవీ భూములను సర్వే చేయించి పేద రైతులకు ఇప్పించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానన్నారు. జాలు కాల్వకు మరమ్మతులు చేయించి పంట పొలాలకు నీరందే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. లిఫ్టుల ఏర్పాటు కోసం భవిష్యత్‌లో బలమైన పోరాటాలు చేసి మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌నాయక్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు రమేష్, క్రాంతికుమార్, సీపీఎం మండల కార్యదర్శి వినోద్‌నాయక్, పాపానాయక్, కోటిరెడ్డి, ఎర్రనాయక్, దయానంద్, శ్రీను, కాంతారావు పాల్గొన్నారు.

**మామ గెలుపుకోసం కోడలు ప్రచారం**

సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి గెలుపు కోరుతూ గురువారం ఆయన కోడలు జూలకంటి దివ్యసుందర్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా హోటల్ వద్ద మిర్చిలు, బొండాలు వేసి ఓటర్లను ఆకట్టుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన మామ, సీపీఎం అభ్యర్థి రంగారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి నాలుగోసారి ఎమ్మెల్యే చేయాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు.

**అవకాశవాద పార్టీలను ఓడించాలి**

వేములపల్లి : అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశవాద పార్టీలను ప్రజలు ఓడించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో మిర్యాలగూడ సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి గెలుపునకు మండలంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోవర్దని, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మీ, నాయకులు సైదులు, భిక్షం, మునగాల నారాయణరెడ్డి, కోడిరెక్క రాధిక, పుట్ట సంపత్, మమత, సుకన్య పాల్గొన్నారు.



మిర్యాలగూడ : దామరచర్లలో ప్రచారంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ : ర్యాలీలో పాల్గొన్న సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ : దామరచర్లలో రంగారెడ్డికి హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

### జానారెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదు

గుర్రంపోడు : 40 ఏళ్ల రాజకీయ అనుభవం, 17 ఏళ్ల పాటు మంత్రిగా పనిచేసిన జానారెడ్డి నాగార్జున సాగర్‌కు చేసిన అభివృద్ధి ఒక్కటీ లేదని ఆస్ట్రేలియా దేశ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎన్ఆర్ఐ కాసర్ల నాగేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నోముల భగత్‌కు మద్దతుగా గురువారం గుర్రంపోడులో ఎన్ఆర్ఐలు ప్రచారంలో భాగంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాగర్‌లో కమలానెహ్రూ ఆస్పత్రి నిర్మించిన సందర్భంలో జానారెడ్డి రాజకీయాల్లో రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు ఉప్పు సాయిరాం, వినయ్ గౌడ్, సాంబరాజు వీరేందర్, శ్రీవేకర్ రెడ్డి, సాయిల రవి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షుడు వెలుగు రవి, యూత్ అధ్యక్షుడు కుప్ప పృథ్వీరాజ్, మేకల అమరేందర్ రెడ్డి, జక్కల భాస్కర్, యాదయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్ఆర్ఐ కాసర్ల నాగేందర్‌రెడ్డి

# బీఆర్‌ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం



ప్రచారంలో మాట్లాడుతున్న బాలునాయక్

కొండమల్లేపల్లి : బీఆర్‌ఎస్ పాలనలో దేవరకొండ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం మండలంలోని దేవరోనితండా, జానిగానితండా, కొత్తబావి, కేశ్య తండా, గుర్రపుతండా, దంజిలాల్‌తండా, గన్య నాయక్‌తండా, ఆంబోతుతండా, చెన్నారం, రాము నిగుండ్లతండాతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటి పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలంపల్లి నర్సింహా, శిరందాసు కృష్ణయ్య, ఎంపిపి రేఖ, ఎం.ఏ.సిరాజ్ ఖాన్, వేణుధర్‌రెడ్డి, లక్కిదాస్, రమావత్ రాజు, నల్లగాసు జానియాదవ్, బూడిద మల్లేశ్‌యాదవ్, మంగ్యానాయక్, కొర్ర నాగరాజు, తోటపల్లి వెంకటయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పాలనలోనే 'మిర్యాలగూడ' అభివృద్ధి

మాడుగులపల్లి : గడిచిన పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలోనే మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి చెందిందని ఎంపీపీ పోకల శ్రీవిద్య అన్నారు. మండలంలోని గుర్రప్పగూడెం, భీమనపల్లి, కల్వలపాలెం గ్రామాల్లో మిర్యాలగూడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావుకు మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలు మరోసారి బీఆర్‌ఎస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కారు గుర్తుపై ఓటు వేసి భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచులు కర్ర వనమ్మ, లింగమ్మ, గడ్డమీది సైదులు, బీఆర్‌ఎస్ నాయకులు చొక్కారావు, పోకల రాజు, గ్రామశాఖ అధ్యక్షులు కేసాని పూర్ణయ్య, సంద్యాల జానయ్య, వెంకట్‌రెడ్డి, నాగరాజు, నాయకులు జగన్, పాల్గొన్నారు.